నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023

NALGONDA

పేజీలు : 12
PAGES




గుర్రంపోడులో ప్రజా ఆశీర్వాద సభకు ర్యాలీగా వస్తున్న జనం

## 70 ఏండ్లలో కాంగ్రెస్
# చేసిందేమీ లేదు

### బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి

- పదవులు అనుభవించడం తప్ప ప్రగతిని పట్టించుకోని జానారెడ్డి
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని నేనే
- మరింత అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ సాగర్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్
- గుర్రంపోడులో ప్రజా ఆశీర్వాద సభ
- పెద్ద ఎత్తున హాజరైన జనం.. భారీ ర్యాలీ

6లో..



సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్

- స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ఉపాధి అవకాశాలు
- సూర్యాపేట జిల్లాలో విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి రూ.1,342 కోట్ల ఖర్చు
- సమైక్య పాలనలో అరకొర కరెంట్‌తో జనం అవస్థలు
- నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు
- సీఎం కేసీఆర్ సంకల్పం, మంత్రి జగదీశ్‌రెడ్డి కృషితో తీరిన కరెంట్ కష్టాలు
- ఇప్పుడు కోతల్లేవు.. ఆయిల్ ఇంజన్లు, ఇన్వర్టర్లు కనిపిస్తలేవ్..



# నాడు కారు చీకట్లు
# నేడు కాంతిరేఖలు

## సకల రంగాల్లో వెలుగులు నింపిన 24 గంటల కరెంట్

సమైక్య పాలనలో కరెంట్ లేక జనం ఎన్నో అవస్థలు పడ్డారు. రోజు మొత్తంలో వచ్చే ఆరు నుంచి ఎనిమిది గంటల కరెంట్‌తో ఏ పనులూ కాకపోయేవి. పరిశ్రమలు నడువకపోయేవి. వ్యాపార సంస్థలు, దవాఖానలు జనరేటర్లపై ఆధారపడేవి. వచ్చిపోయే కరెంట్‌తో పూర్తి స్థాయిలో నీరందక పంట పొలాలు ఎండిపోయేవి. లోఓల్టేజీతో వచ్చే కరెంట్‌తో తరుచూ మోటర్లు, ఫ్యాన్లు, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించారు. ఆ శాఖ మంత్రిగా జగదీశ్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో పనిచేశారు. కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. నాటి ఇబ్బందులన్నీ అధిగమించి అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నారు. 2017 సంవత్సరం నుంచి 24 గంటల కరెంట్‌ను సరఫరా చేస్తున్నారు. నాడు అంధకారంలో మగ్గిన తండాలు, మారుమూల గ్రామాల్లోనూ నేడు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతున్నది. పరిశ్రమలు విరామం లేకుండా నడుస్తున్నాయి. స్వయం ఉపాధిని నమ్ముకొని పని చేసుకునే వారికి నిరంతర కరెంట్ ఎంతో దోహదపడుతున్నది. బోర్లు, బావుల ద్వారా రైతులు పంటలు పుష్కలంగా పండిస్తున్నారు. విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగినా సర్కారు ఏ సమస్యా లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త పడుతున్నది. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే మెరుగైన విద్యుత్ కోసం రూ.1,342 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది.

– సూర్యాపేట, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)

IIIలో..



### 24గంటల కరెంటుతో పనులు ముమ్మరంగా నడుస్తున్నయ్

ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు సరిగ్గా ఉండకపోవడంతో ఫర్నిచర్, ఉడ్ వర్క్ పనులు అసలు జరిగేవి కావు. సీఎం కేసీఆర్ పెద్ద పరిశ్రమల నుంచి చిన్న పరిశ్రమల వరకు 24గంటల కరెంటు ఇవ్వడంతో నేడు రోజంతా మిషన్లు నడుస్తున్నాయి. ఫర్నిచర్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులు ఎక్కువ జరుగుతుండడంతో నెలకు 40 నుంచి 50 వేల రూపాయల వరకు సంపాదిస్తున్నాం. మరో నలుగురికి ఉపాధి దొరుకుతున్నది. పరిశ్రమలకు 24గంటల విద్యుత్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు.

– పగిడోజు యశోద, జనగాం క్రాస్ రోడ్డు (సూర్యాపేట రూరల్)

## అమిత్‌షా సభ అట్టర్‌ఫ్లాప్

సూర్యాపేటలో జనం లేని బీజేపీ సభ

- 30 వేలు అనుకుంటే 10 వేల మంది కూడా రాలేదు
- నాలుగు నియోజకవర్గాల నుంచి తరలించినా ఖాళీ కుర్చీలే దర్శనం
- 12 నిమిషాలతో ప్రసంగం ముగించిన అమిత్ షా

3లో..



సూర్యాపేట : బీజేపీ సభలో అమిత్‌షా మాట్లాడుతుండగా ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

## కాంగ్రెస్‌పై కర్షకుల కన్నెర్ర

### రెండోరోజూ ఆందోళనలు చేసిన అన్నదాతలు, బీఆర్ఎస్ శ్రేణులు

కాంగ్రెస్ దిష్టిబొమ్మల దహనం

రైతు బంధు ఆపేయాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంపై మండిపాటు

లోపలి పేజీల్లో..

రైతుబంధు సాయం నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రెండోరోజూ రోడ్డెక్కి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆందోళనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. మాణిక్‌రావు ఠాక్రే, రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని శపథంబూనారు.



గరిడేపల్లి : కల్మల్‌చెర్వు గ్రామంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు